కథానిక:

# నామకరణ మహోత్సవం

రచన:
శ్రీ ఇసుకపల్లి
లక్ష్మీనరసింహశాస్త్రి

"ఇక నామకరణమహోత్సవము. ఏం నామకరణము చెయ్యదల్చుకున్నారో చెప్పండి. ఇప్పటికే చాలా ప్రొద్దు పోయింది. నక్షత్రాన్నిబట్టి నామకరణంలో 'భ' అనే అక్షరము వుండాలి. పెద్దలు నిర్ణయించండి!"

"మీరు యేపేరు పెట్టినా, నాకు వెంకటేశ్వరస్వామి మొక్కుంది. మీకు తెలుసు కదా, అదిమాత్రం మరిచేపోకండి."

'వాళ్ల తాతయ్యపేరు పెట్టరూ?'

"ఎప్పుడూ పాతచింతకాయపచ్చడేనా? క్రొత్త పంథాలో నడవాలి పేరు. మరి యేంపేరు పెట్టిస్తావో, రామమూర్తీ! నా వుద్దేశం స్వరాజ్యం వచ్చినతర్వాత పుట్టాడుకాబట్టి 'విజయకుమార్' అని పెడితే బాగుంటుంది."

"మా కాలంలో యిలాంటి పేర్లు యెరగం. ఏదైనా దేవుడి పేరు వుండాలిగాని, యిదేమిటి?"

"నెహ్రూ, గాంధీ, యీ పేర్లల్లో యేదైనా పెట్టితే?"

"అది చాలా అనవసరం. వాళ్ల పేర్లు చెడగొట్టటమేగాని అంతకంటె యేమీ లేదు. అంత గొప్పవాడే అయితే, పేరు అర్థం రాదులే. అదిమాత్రం పెట్టకండి. నాకేమాత్రం యిష్టం లేదు."

"పేరులో 'భ' వచ్చేటట్లు చూడండి."

"అమ్మా! మాష్టారు నిన్న రామరావణయుద్ధం పాఠం చెప్పాడే, దాంట్లో కుంభకర్ణుడు వచ్చాడు. ఆ పేరు పెట్టితే 'భ' వస్తుందిగా!"

"ఛ! వెధవ! నోరు ముయ్యి! యింకా వాళ్లు విన్నారుకాదు. తప్పు. అట్లా అనకూడదమ్మా."

"ఏం, మామగారు యేమీ మాట్లాడటంలేదు. ఏమిటి మీ సలహా?"

"పేరులో యేముంది, యేదో వకటి పెట్టేసెయ్యండి. పెద్దవాళ్లయినతర్వాత వాళ్లకు నచ్చకపోతే యెలాగో మార్చుకుంటారు. మనం పెట్టిన పేర్లు వుంచుతారా, పెడతారా? మా మేనల్లుడికి సీతాపతి అని నిక్షేపంలాంటి పేరు పెట్టితే, కాలేజీలో 'సుఖదేవ్' అని వ్రాయించుకున్నాట్ట. మాకేం తెలుసూ? సుఖదేవ్ వున్నాడా అని మొన్న ఒకాయన వస్తే యీ చుట్టుప్రక్కల లేడని చెప్పా!"

"అవును, రామలింగేశ్వరప్రసాదమూర్తి అని పెట్టాము మన ప్రసాద్‌కు, కాలేజీలో అందరూ రామమూర్తి అనే పిలవటం. మనకు ప్రసాద్ అంటేగాని తెలీదు కదా, మొన్న మావాడు కాలేజి వెళ్లి, రిజిష్టర్లన్నీ వెతికితే ప్రసాద్ వుంటేగా? కొంపతీసి వీడు కాలేజీలో చేరాడా, లేదా అనిపించింది."

"అసలు యిదంతా కాలేజీచదువుల్లో వుందండి."

"ఒకవిషయం మాట్లాడుతుంటే, యింకో విషయంలోకి పోతారే! ముందర పేరేమిటో తేల్చండి. తర్వాత కాలేజీలగురించి చర్చిద్దాము."

"పెద్దవాళ్లం మేము వున్నాముకనక నామకరణం చెయ్యటం మా విధి. తర్వాత వాళ్ల యిష్టం."

"ఇప్పుడు యీ నక్షత్రాలూ, యివన్నీ యెవరు చూసొచ్చారు? పిల్లవాణ్ణిబట్టి పెట్టితే సరి పేరు."

"అట్లా అవుతే 'హనుమంతయ్య' అని పెట్టండి చక్కగా సరిపోతుంది."

"ఆహా! ఏ అమ్మ, వదిన! మా చిట్టికి మా అన్నయ్యపోలిక వచ్చిందికాబట్టి సరిపోయిందిగాని, లేకపోతే యెంత లక్షణంగానైనా వుండేవాడు! నువ్వుకూడా ఆక్షేపించాలీ?"

"బల్లో వేసినాకూడా యింకా చిట్టేమిటి? పేరు పెట్టి చెప్పరాదూ?"

"రంగునబట్టి అయితే నీలమేఘశ్యాముడు."

"శ్రీరామచంద్రమూర్తి రంగు ఇంకే!"

"ఆఁ, పోలిక్కేమీ లోపం లేదు."

"నడుములు పీక్కుపోతున్నాయి."

"మరి యేం చెయ్యమంటావు? నువ్వే చెప్పు యేదో వక పేరు."

"శ్రీ వెంకటసాయీకృష్ణరంగనాధరావు"

"ఓహో! సాయిబాబ భక్తుడుగామాలు."

"రావు యేమిటి రావు, శాస్త్రి, శర్మో వుండాలిగాని చివర, ఎంత తోస్తే అంతేనా?"

"సాయీనాథ్!"

"వెంకట వచ్చింది కదా! వెంకటేశ్వరస్వామి రక్షించు."

"సత్యనారాయణస్వామికి మొక్కుకున్నాంకదా మరి.."

"వేదాద్రి వెళ్లివచ్చామూ, దాని మాటేదిరా? నిమిషంలో ముగించావు!"

"ఎంత చేస్తే యింత అయ్యారు! తాతగారు పోతూపోతూ తనపేరు పెట్టమని చెప్పారు! వీసమంతైనా లక్ష్యముంచావూ? రామ అనే శబ్దం తగిలిస్తే వారి పేరుకూడ వచ్చేదా! అంత మరుపా మరి?"

"ఏమండీ, పిల్లవాడు పుట్టితే, 'మోహను' అని పెట్టదాము అనుకున్నాంకదా, మరిచేపోయ్యారా?"

"ఆధునికంగా వుండాలంటే - సాయీనూ, నాయీనూ!"

"నోరుముయ్, సాయిబాబానే అంటున్నావే!"

"ప్రొద్దుపోతోంది. ఏదో వకటి నిశ్చయం చెయ్యండి. ఇప్పటికే చాలా కాలాతీతమైంది."

"ఏమిటండీ మీకు తొందర? ఇవ్వాళ ప్రొద్దుపోతుంది. రేపు ప్రొద్దుపోతుందా?"

"ఒకే రామమూర్తి, చివర శాస్త్రి, శర్మ, అని తగిలించకండి, యీ రోజుల్లో చాలా తంటా వస్తుంది. చూస్తున్నాంగదా మనము!"

"అవుతే 'రెడ్డి' అని పెట్టమంటావా? లేకపోతే నువ్వు చెప్పేది యెట్లా వుంది? అంత వుద్యోగమే యివ్వకపోతే, ఇంత విజ్ఞానము వున్నవాళ్లు యెక్కడో అక్కడ పొట్ట పోసుకుంటార్లే, ఒకడిచ్చేదేమిటి?"

"ఎప్పటి మాటలో యిప్పుడెందుకండీ?"

"అది కాదు మామయ్య, యిప్పుడు పరిస్థితులు యిట్లా వున్నాయని మెల్లిగా చెప్తుంటే అంత నామీద లేస్తాడే. నేను ఆమాత్రం అరవలేననా?"

"వూరుకో, నాయనా, వూరుకో. ఈ కాసేపు అవనీ, అంతా అయినతర్వాత కంత అప్పడాలని!"

"ఏంపేరు పెట్టుకుంటే యెవరికేం కావాలి? వస్తారా, రామమూర్తీ."

"ఒరేయ్!..."

"లేకపోతే వీరుల పేర్లు పెట్టితే, శివాజీగాని, రాణాప్రతాప్ గాని?"

"పోరా, ఆర్. యస్. యస్ మొహం! నువ్వుకూడ సలహాలా?"

"నేను చెప్తున్నా, వెంకటసత్యనారాయణ లక్ష్మీ సాయీరామమోహనరంగ శాస్త్రి."

(45-వ పేజీ చూడండి)

## సినిమా

(40 వ పేజీ తరువాయి)

ఇక్కడనుండి సినిమా మెకానిక్కులు మోటారుకార్లమీద - ఓడలమీద - గుర్రాలమీద - సినిమా ప్రేక్షకులకై అమూల్యము లగు బహుమతులను పెట్టెల్లో వుంచుకొని తీసుకెళ్లుతారు. సోవియట్ కళా ప్రభాసిత డాక్యుమెంటరీ చిత్రాలు, సులభగ్రాహ్యమైన సైంటిఫిక్ చిత్రాలు ఇవే వారు ప్రజలకిచ్చే బహుమతులు. 1950 సంవత్సరాంతానికి జిల్లా - గ్రామీణ కేంద్రాలలో 32,600 సినిమాలు పనిచేస్తాయి. యుద్ధానికి పూర్వంతో పోల్చిజూస్తే ఇది 100 కి 50 పాళ్లు అభివృద్ధి అన్నమాట.

సోవియట్ యూనియన్‌లో గ్రామీణ క్లబ్బులు, పఠనకుటీరాలు అత్యధికంగా వున్నాయి. గత యుద్ధసమయంలో ఇటువంటి విజ్ఞానకేంద్రాలు పెద్ద దెబ్బ తిన్నాయి. వేలసంఖ్యలో నాశన మైపోయాయి. యుద్ధ మంతమవడంతోనే సోవియట్ ప్రభుత్వమూ, ప్రజలూ యీ సంస్థలను తిరిగి పునర్నిర్మించ బూనుకున్నారు.

ఈనాడు సోవియట్ రష్యాదేశంలో 13000 లకు పైగా గ్రామీణక్లబ్బులూ, 16000 వరకూ సమష్టి వ్యవసాయ క్షేత్రాలకు చెందిన విజ్ఞానమందిరాలూ, 2452 జిల్లా విజ్ఞానకేంద్రాలూ, 28000 లకు పైగా సామాన్య పఠనకుటీరాలు నెలకొని వున్నాయి.

రష్యాలో పల్లెగ్రామాలు - పట్టణాలు ఏడాది కేడాదికి అతి సుందరంగా తయారవుతున్నాయి. గత కొన్ని సంవత్సరాల్లో నిర్మింపబడ్డ సుందరమైన నివాసగృహాల మధ్య - విజ్ఞానమందిరాలకు, థియేటర్ భవనాలకు, క్లబ్బులకు ముఖ్యస్థానం వుంది. కారణం అవి మనోహరమైనవి; మహోన్నతమైనవి.

ప్రజాభివృద్ధికై సర్వవిధాలా కృషి జేస్తూన్న సోవియట్ ప్రభుత్వం సినిమా - నాటక - కళలద్వారా సంస్కృతీవికాసానికికూడా తీవ్రంగా పనిజేస్తోంది. ప్రభుత్వ బడ్జెట్టునుండి చాలా ధనం కేటాయించబడుతోంది. సినిమా - నాటక కళాభివృద్ధికి, వైజ్ఞానాభివృద్ధికిగాను సోవియట్ ప్రభుత్వం బడ్జెట్టునుండి 1950 సంవత్సరానికి కేటాయింపబడిన మొత్తం 1,20,700 మిలియన్ రూబుల్సు.

ప్రపంచంలో అత్యున్నతమైనట్టీ, అతి ఆధునికమైనట్టీ, ప్రజాస్వామిక సంస్కృతీ వికాసానికై సోవియట్ ప్రభుత్వం అన్ని సౌకర్యాలూ కలుగజేస్తోంది; ఇంకనూ కలుగజేయనుంది.

---

## నామకరణ మహాత్మ్యం

(26-వ పేజీ తరువాయి)

"శాయీనాన్,"

"ఆ శాయే వద్దన్నా, తలకాయ వాచిపోతోంది."

"అయినా యీ పేరు అతికించినట్టుంది గాని యేదైనా సమస్యయంగా వుందీ!"

"అవును యిన్ని పేర్లు రావాలంటే, ఒకదానిప్రక్కన ఒకటి వ్రాయటమే. అదిగో, సణుగుతోంది. పేర్లో నరసింహస్వామి రాలేదనేగా? లక్ష్మిలోనే వుంది ఆ అర్థం."

"నక్షత్రప్రకారం 'భ' రాలేదండీ."

"ఇంకా 'భ' కూడా యెక్కడ పెట్టమంటావు" ఇప్పటికే సతమత మయ్యాను అందర్నీ తృప్తిపరచలేక. శాస్త్రి 'భ' పెట్టు, విసుగు పుట్టేదాకా!"

"అంతకోప మవుతే..."

"నువ్వు చెప్పాల్సింది చెప్పావుగాకుట య్యా, ఇంకా యెన్ని సార్లు చెపుతావు?"

"వశిష్టులుగారూ, మీరు వూరుకోండి... అన్నయ్యా, ఏదో అయిపోయిందగా?"

"సరే యిక మడిగట్టుకోండి అయిందన్నమాటేగా?"

"ఏమిటి మడిగట్టుకోటం? నీకు అంత ఆకలిగా వుంటే నువ్వెళ్లి తిను. ఇప్పుడు యీపేరు ఖాయం చేశారనా?"

"సరే నేను పెట్టిన పేరు నీ కిష్టంలేకపోతే నీ యిష్టంవచ్చింది పెట్టుకో. నేను స్నానమన్నా చేస్తా."

"అదేమిటి, అన్నయ్యా, పెద్దవారు మీ రిక్కడ వుండి, పేరు పెట్టించి, ఆశీర్వచనము చేయ్యాలి. మీరు వెళ్లిపోతే యెలాగు?"

"యూశారా యెందాకా వచ్చిందో మన వాళ్ల తతంగంఎంత Backward state లో వున్నారో ఆలోచించండి. Foreign countriesలో యీ Christening functionకు యింత గందరగోళం వుండదు. ఏదో Something అనుకుంటారు. అయిపోతుంది."

"ఆ లండనుదొరతో నీకు కూడ యేమిటి?"

"జైప్రకాశ్ పెట్టు చాల బాగుంటుంది"

"మావాడికి వుగ్గుపాలనుంచి అక్కర్లేదు లే సోషలిజం."

"ఏమిటా మాటలు. పేరు చాలా బాగుందని నేను అంటే, అనవసరంగా రాజకీయాల మాట యెత్తుతావే. అందుకనే విసుగు పుట్టుతుంది నిన్ను చూస్తే"

"వశిష్టులుగారూ, మీరు చెప్పండి యేదైనా పేరు?"

"నా కెందుకు? 'భ' రావాలంటేనే, నామీదకు తాడెత్తు లేచారు. మీ రేది వ్రాయమంటే అదే వ్రాయిస్తాను"

"అసలు యింాంటి తికమకలున్నాయని తెలుస్తే మరందరే యేదోవకటి అనుకొని రావాలి గాని, తీరా పీటలమీద కూర్చున్న తర్వాత యీ తర్జనభర్జన లేమిటి? ఎంతసేపు యింా కూర్చోవటం? నాకు విసుగుపుట్టుతోంది. నేను వెళ్లుతున్నా."

"అందరు వెళ్లితే నేను లేస్తా."

"తప్పు, తప్పు, నువ్వు లేవకూడదు. అల్లా అయితే యేదోవకటి నువ్వే చెప్పెయ్యి."

"వెంకటరామమోహన్."

